# దాంపత్య మధురిమలు

## సీక్రెట్స్ ఆఫ్ హ్యాపీ ఫ్యామిలీ



డా॥ జి సమరం

# దాంపత్య మధురిమలు

## డా॥ జి.సమరం


| | | |
|---|---|---|
| మొదటి ముద్రణ | : | అక్టోబరు, 2019 |
| కవర్ డిజైన్ | : | ఎన్.వి. రమణ |
| డి.టి.పి. | : | సూర్య గ్రాఫిక్స్, విజయవాడ |
| ప్రింటింగ్ | : | రావెళ్ళ ఆఫ్‌సెట్ ప్రింటర్స్,<br>విజయవాడ. |
| పబ్లిషర్ | : | **వాసవ్య బుక్ హౌస్,**<br>బెంజిసర్కిల్, విజయవాడ-10<br>సెల్ : 80081 23400 |
| వెల | : | **₹200/-** |

# పెళ్ళికి ముందు అబ్బాయి, అమ్మాయి ఏం మాట్లాడుకోవాలి?

పెళ్ళంటే నూరేళ్ళ పంట. ఇద్దరూ కలిసి వందేళ్ళు పిల్లాజెల్లాతో హాయిగా, ఆనందంగా గడిపే జీవితం ఇది. జీవితం హాయిగా, ఆనందంగా గడవాలంటే దంపతులిద్దరి మనస్సులు ఒకటవ్వాలి. "నీ కోసం నేను, నాకోసం నువ్వు", "ఇద్దరి కోసం ఇద్దరం" అన్నట్లుగా అన్నింటిలోనూ ఒకటై మెదిలితేనే జీవితం అంతా సాఫీగా సాగిపోతుంది. దాంపత్య జీవితం సాఫీగా సాగిపోవాలంటే తొలి దశలోనే దానికి సరైన దశ, దిశ ఏర్పడాలి. ఇద్దరూ ఒక కామన్ అండర్‌స్టాండింగ్‌కి రావాలి. ఇద్దరూ అనుకునేది ఒకటైనప్పుడు ఏ గొడవా ఉండదు. అంతా సజావుగా సాగిపోతుంది.

## పెద్దలు కుదిర్చిన పెళ్ళిళ్ళల్లో పిల్లల ఇష్టాలు

పూర్వకాలంలో అబ్బాయి, అమ్మాయి ఇష్టాయిష్టాలతో ప్రమేయం లేకుండా తల్లితండ్రుల ఇష్టాయిష్టాలే వాళ్ళ ఇష్టాయిష్టాలుగా పరిగణించేవాళ్ళు. తల్లితండ్రులకి నచ్చితే ఆ పెళ్ళి అయిపోయేది. కాని ఇప్పుడు రోజులు మారాయి. ఇదివరకులాగా కాకుండా ఈ రోజుల్లో పెళ్ళి చూపుల్లో, పెళ్ళికి ముందు అమ్మాయి, అబ్బాయి మాట్లాడుకోవడం అనేది ముఖ్యమైన అంశంగా ఉంది. నిజానికి ఇది చాలా ముఖ్యమైన విషయం. ఒకరినొకరిని అర్థం చేసుకోవడానికి చాలావరకు తోడ్పడుతుంది. కాని చాలామందికి అలా కలిసినప్పుడు ఏం మాట్లాడుకోవాలి అనేది ఓ పజిల్‌గా ఉంటుంది. అందుకనే ఆ సమయంలో ఎక్కువ సమయం

మౌనమే ఉంటుంది. కాని వివాహ జీవితం ఎంతో పటిష్టంగా ఉండటానికి ముందుగానే ఇద్దరూ వాళ్ళ ఇష్టాయిష్టాలని షేర్ చేసుకోవడం ఎంతో అవసరం. అందుకనే పెళ్ళికి ముందు మాట్లాడాలనుకునే సందర్భాన్ని ఎలా వినియోగించుకోవాలి, ఏం మాట్లాడుకోవాలి, ఒకరినొకరు ఎలా తెలుసుకోవాలి అనేది చాలా అవసరం.

## షార్ట్ ఇంటర్వ్యూ-షార్ప్ ఆన్సర్స్

ఒక అబ్బాయి అయినా, ఒక అమ్మాయి అయినా పెళ్ళి చూపుల్లో మాట్లాడుకోవలసి వచ్చినప్పుడు రెండవవాళ్ళని వేయవలసిన ప్రశ్నలు కొన్ని ముఖ్యమైనవి ఉంటాయి.

1. మీరు నాలో ఏం చూసి నన్ను ఇష్టపడుతున్నారు?
2. నన్ను ఎందుకు ఇష్టపడుతున్నారు?
3. నాలో మీకు నచ్చిన విషయం ఏమిటి?

వీటికి సమాధానంగా మీ నవ్వు బాగుంది, మీ కళ్ళు బాగున్నాయి, అందంగా ఉన్నావు, మగవాడిని అయితే మేన్లీగా ఉన్నావు, మీలో మంచి షార్ప్ ఫీచర్స్ ఉన్నాయి, మంచి కాన్ఫిడెన్స్ లెవల్స్ కనబడుతున్నాయి, నాకు సరిపోయిన జోడీ అనిపిస్తోంది – అనే సమాధానాలు రావచ్చు. కాని జీవితాంతం కలిసి ఉండవలసిన వాళ్ళకి 5నిముషాలు, 10నిముషాల్లో ఇటువంటి కంక్లూజన్‌తో కుదరదు. దీనికి మించి సంసారిక జీవితానికి ముడిపడి అనేకం ఉంటాయి. వాటిని కూడా మాట్లాడుకోవాలి. లేకపోతే తర్వాత ఇబ్బందులు చాలా వస్తాయి.

## ప్రతి ఒక్కరికి సొంత ఇష్టాలు ఉంటాయి, వాటిని గుర్తించాలి

కొందరైతే నా ఇష్టం ఏమీ లేదు. అంతా అమ్మానాన్నల ఇష్టమే. వాళ్లు ఓకే అంటే నాకూ ఓకే అని చాలా సింపుల్‌గా తేల్చేస్తారు. కాని వ్యక్తిగత ఇష్టం అనేది అత్యంత అవసరం. తల్లితండ్రుల ఇష్టమే సమస్తం అనుకుంటే తప్పు. జీవితాంతం కలిసి ఉండాలి కనుక వ్యక్తి ఇష్టం కూడా చాలా ముఖ్యం. ప్రతి వ్యక్తికి కొన్ని ప్రత్యేకమైన కోరికలు ఉంటాయి, ఎమోషన్స్ ఉంటాయి. ఆ ఎమోషన్స్‌ని, ఫీలింగ్స్‌ని సాటిస్‌ఫై చేయవలసిన అవసరం ఉంటుంది. లేకపోతే జీవితం నిస్సారంగా ఉంటుంది. లేదా నిరంతరం గొడవలతో గడుస్తుంది. అందుకని తన సొంత ఇష్టాలు ఏమిటో స్పష్టంగా ఉండాలి. వాటిని వ్యక్తపరచాలి కూడా. పెళ్ళి చూపుల్లో మాట్లాడుకునేటప్పుడు మౌనంగా ఉండిపోవడమో, తల వంచుకుని కూర్చుని ఉండటమో పనికిరాదు. కొందరిలో నేను నచ్చుతానో, నచ్చనో అన్న భయం ఉంటుంది. కట్నం గురించి

# పండంటి కాపురాన్ని పరిమళింపజేసే అద్భుతమైన సూత్రాలు

స్వీట్ సెవెంటీన్‌లో ఉన్న స్వప్న తనకు రాబోయే భర్త గురించి ఎన్నో తీయని కలలు కంది. ఆ కలల్లో నిరంతరం మెదిలేది గ్రీకు వీరుడే. మన్మధుడులా ఉండే రాజకుమారుడే. అతని చూపులు కవ్వించినట్లుగానే నిరంతరం మనస్సుని గిలిగింతలు పెడుతూ ఉంటాయి. ఆ గ్రీకువీరుడితో చెట్టపట్టాలేసుకుని గెంతులేయని తోటలే లేవు. చెట్టపట్టాలేసుకుని ఎక్కని పర్వతాలే లేవు. మంచుకొండలు ఎక్కి మనసారా దొర్లిపోని ప్రదేశాలే లేవు. తనకి కాబోయే భర్త గురించి ఆమె ఊహలు ఎన్నెన్నో. నిజంగానే తనకి తగ్గ మొగుడు వస్తాడని ఎంతో నమ్మకం.

స్వీట్ సెవెంటీన్ దాటి స్వప్న 18 సంవత్సరాల వయస్సులో అడుగుపెట్టింది. 18 సంవత్సరాలు నిండగానే, అమ్మా నాన్న మంచి సంబంధం అంటూ ఓ యువకునితో మూడు ముళ్ళు వేయించారు. తీరా చూస్తే అతను తాను కలలు కన్న గ్రీకువీరుడు కాదని ఒట్టి గ్రీడీ వీరుడని తేలిపోయింది. ప్రతి రూపాయి గీచి గీచి ఇచ్చే పిసినారివాడు తనకి భర్త అయ్యాడు. కలల సౌధం ఒక్కసారిగా కూలిపోయింది. నిస్సహాయురాలిగా మిగిలిపోయింది.

## కార్యేషు దాసి, శయనేషు రంభ

స్వప్న పరిస్థితి అలా అయితే సుందర్ పరిస్థితి మరొకటి అయింది. అతను కూడా స్వప్నకి ఏమీ తీసిపోలేదు. తనకు కాబోయే భార్య ఎంతో అనుకూలవతి అనీ, తనని కళ్ళల్లో పెట్టుకుని నిరంతరం సేవలు అందిస్తుందనీ, చెప్పలేనంత సుఖాన్ని అందిస్తుందనీ, నేనున్నాను

కదా నీకెందుకు ఆ శ్రమ అంటూ అన్నీ తానై చూసుకుంటుందనీ ఎంతెంతో ఊహించాడు. కార్యేషు దాసి, శయనేషు రంభ దొరకడమంటే ఆనందమే ఆనందం, సుఖమే సుఖం అని ఉబ్బితబ్బిబ్బు అయిపోయాడు. చివరకి పొద్దున్న తాను కాఫీ కలిపిస్తే గాని నిద్ర లేవని పెళ్ళాం దొరికింది. అతని కలలన్నీ చిందర వందర అయ్యాయి.

## కలలు కనండి, కలలని వాస్తవం చేసుకోండి

కలలు కనండి, కలలు వాస్తవం చేసుకోండి అన్న సూక్తి ఎందరో యువతీ యువకులని తనకు కాబోయే జీవిత భాగస్వామి గురించి ఊహల్లో తేలిపోయేటట్లు చేస్తుంది. కాబోయే జీవిత భాగస్వామి గురించి ఎన్ని ఊహలో, వాళ్ళకి ఎన్ని ఊసులో మాటలకు అందనివి. చివరికి వాస్తవ జగత్తులోకి వచ్చేసరికి ఎందరికో డ్యామిట్ కథ అడ్డం తిరిగిందని అనిపిస్తుంది.

## కలలు వేరు, వాస్తవాలు వేరు

ఇలాంటి భర్త రావాలనో, ఇలాంటి భార్య కావాలనో కలలు కనడం తప్పు కాదు. అసలు ఉప్పొంగే యవ్వనంలో ఉన్న యువతీ యువకులు కలలు కనకుండా ఉండలేరు. అందులోనూ వాళ్ళ జీవిత భాగస్వామి గురించి మరీ. కాని వాళ్ళ కలలు సాకారం కానప్పుడు ఎంతో నిరాశకి లోనవుతారు. అంతవరకు ఊహలు వేరు, వాస్తవాలు వేరు అనేది గుర్తుకే రాదు.

## కోరుకున్న జీవిత భాగస్వామి లభ్యం కాకపోవడం ఎందుకని?

మనిషి గురించి, మనస్సు గురించి అవగాహన అవసరం. మనిషి పైకి బాగుండవచ్చు కాని మనస్సు మరోలా ఉండవచ్చు. ప్రతి వ్యక్తిలోనూ పాజిటివ్ క్వాలిటీస్ ఉంటాయి, నెగెటివ్ క్వాలిటీస్ ఉంటాయి. పాజిటివ్ క్వాలిటీస్‌ని పెంచుకున్న వాళ్ళ పర్సనాలిటి ఫ్లవరింగ్‌లా ఉంటుంది. నెగెటివ్ క్వాలిటీస్ డామినేట్ చేస్తే బిహేవియర్ డ్యామేజింగ్‌గా ఉంటుంది. అటువంటప్పుడే గ్రీకు వీరుడు అనుకున్నవాడు పరమ పిసినారిగా, పనికిరానివాడిగా ఉంటాడు. కొన్ని సందర్భాలలో ఇష్టంలేని పెళ్ళి చేసుకుంటారు. ఇంకొందరు ప్రేమించింది ఒకరిని, పెళ్ళి చేసుకున్నది మరొకరిని అవుతుంది. అటువంటప్పుడు జీవిత భాగస్వామి ఎడల వాళ్ళ ప్రవర్తన విలక్షణంగా ఉంటుంది.

యవ్వనం పొంగులు చిందులేస్తున్న ఓ అమ్మాయి నాకు కాబోయే భర్త రోజూ గుప్పెడు

# ముప్పు తెచ్చే వ్యామోహం

సుందర్ భార్య సుందరి. పేరుకు తగ్గట్టుగానే సుందరంగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే సుందర్ కంటే సుందరి ఎంతో అందంగా ఉంటుంది. చూడముచ్చటగా ఉంటుంది. ఆమెను చూస్తూ ఉంటే కళ్ళు ప్రక్కకి తిప్పుకోవడం కష్టం.

విచిత్రం ఏమిటంటే అంత అందమైన భార్య ఉన్నప్పటికీ సుందర్ పరస్త్రీ వ్యామోహం కలిగి ఉన్నాడు. ఒక విధంగా చెప్పాలంటే సుందరి కంటే వేశ్యలు, పరస్త్రీలు అంటే అతనికి మక్కువ.

తన మీద కంటే సుందర్‌కి పరస్త్రీల మీద ఆసక్తి ఉండటానికి కారణం లేకపోలేదు. సుందరి అతని కౌగిలిలో నలిగిపోతున్నా, అందులో తన్మయత్వం పొందుతున్నా, " నీ కౌగిలి నాకెంతో సుఖాన్ని కలిగిస్తుంది" అని ఒక్కమాట కూడా అనదు, "నువ్వెంత మగాడివో" అని మెచ్చుకోదు. మనస్సులో మాత్రం ఆస్వాదిస్తుంది, ఆనందిస్తుంది.

కాని ఏం లాభం ! అదే పరస్త్రీలయితే "నీ మగతనం నా మనస్సుని దోచేసింది. ఇరగదీసి పారేసావ్, ఎప్పుడు నువ్వే కావాలి" అనే డైలాగులు పిచ్చిపిచ్చిగా వదిలేస్తూ ఉంటే అతను ఉబ్బి తబ్బిబ్బు అయిపోతాడు. ఇంకా ఇంకా రెచ్చిపోతాడు.

నిజం చెప్పాలంటే పరస్త్రీల కంటే సుందరి ఎక్కువ తృప్తిని, ఆనందాన్ని పొందుతుంది. పరస్త్రీలదంతా నటనే అయినా మనస్సులోని మాట పెదవి దాటకపోవడంతో సుందర్ దృష్టిలో సుందరి ఒట్టి మొద్దు రాచిప్ప. ఎటువంటి స్పందనలు లేని మనిషి.

## మగతనాన్ని మెచ్చుకుంటేనే నిజమైన మగువ !

సాధారణంగా పురుషునికి తన మగతనాన్ని, కామసామర్థ్యాన్ని మెచ్చుకోవాలని కోరికగా ఉంటుంది. మగవాడు స్త్రీ ముందు తన మనస్సులోని మాటని బయటకు చెప్పలేకపోయినప్పటికీ అంతర్గతంగా ఉండే భావన ఇదే. అందుకే తాను రతిలో పాల్గొన్నప్పుడు ఆమె స్పందన కోసం చూస్తాడు. ప్రశంస కోసం ఎదురు చూస్తాడు. కళ్ళల్లో తృప్తి కోసం చూస్తాడు. లైంగికార్యంలో పాల్గొన్నప్పుడు ప్రతిసారి స్త్రీ నుండి రెస్పాన్స్ ఆశిస్తాడు. అందుకనే భార్య మాటలతో తృప్తిని వ్యక్తీకరించకపోయినా తన కళ్ళ ద్వారా భర్త కామసామర్థ్యాన్ని అభినందించగలగాలి. కాని నిత్య జీవితంలో భార్య భర్త కామసామర్థ్యంతో తృప్తి పొందినప్పటికీ బయటకి వ్యక్తీకరించదు. బయటకి వ్యక్తీకరించడం సిగ్గులేని విషయంగా భావిస్తుంది. కాని భార్య తన కామసామర్థ్యాన్ని మెచ్చుకుంటే అతని ఆనందానికి అంతు ఉండదు. ఇటువంటి అవకాశం మామూలు దాంపత్య జీవితంలో ఎవరికో తప్ప లభించదు.

## దిమ్మ తిరిగిపోయింది

స్త్రీ పొగడ్త పొందాలని ఆరాటపడే పురుషుడు ఎప్పుడైనా పరాయి స్త్రీతో సెక్స్‌లో పాల్గొన్నప్పుడు తన మనస్సులో మాట బయటపెట్టేస్తాడు. తన వల్ల సుఖం అనిపించిందా, సెక్స్‌లో చక్కగా పాల్గొన్నానా, ఎలా ఉంది అని అడిగేసి ఆమె నుండి కాంప్లిమెంటు కోసం ఎదురు చూస్తాడు. ఇటువంటి పరాయి స్త్రీలు చాలామంది పురుషుల మనస్తత్వాన్ని ముందే పసిగట్టి అతను అడగక ముందే "నీ దెబ్బతో నా దిమ్మ తిరిగిపోయింది" అని స్ట్రాంగ్ కాంప్లిమెంట్ ఇచ్చేస్తారు. పైగా అతన్ని వదలాలని అనిపించడం లేదంటారు. మాటల్లోని తీపిదనం, కళ్ళల్లోని చురుకుదనం అతనిలోని వేడిని మరింత పెంచేస్తాయి. ఇదే వేశ్యలయితే అతని దగ్గర డబ్బులయిపోయే వరకు తెగ పొగిడేసి చివరికి ముఖం చాటేస్తారు. ఇలాంటి పొగడ్తలు చేసే వేశ్యలు దొరికినప్పుడే అందమైన భార్యను కూడా నిర్లక్ష్యం చేసి వేశ్యాలోలుడు అవుతారు.

## భర్త మనస్సుని భార్య గుర్తించాలి

భర్త వేశ్యాలోలుడు అవడానికి గల మానసిక కారణాన్ని గుర్తించిన భార్య చాలా మెళుకువుగా వ్యవహరించాలి. ఏ విధంగానూ అతన్ని నిందించకూడదు. అతని మీద విసుగు చూపకూడదు. అతన్ని నిందించినట్లయితే వేశ్యలకి మరింత చేరువ అవుతాడు. సంసార

# పెళ్ళి తరువాత కూడా ఆత్మీయ బంధం కొనసాగాలంటే...

ప్రేమ అనేది రెండు హృదయాల కలయిక.

ఏకాత్మత.

తనువులు వేరైనప్పటికీ మనస్సులు ఒకటై పరిమళించడం.

ప్రేమ అనేది మాటలకు అందనిది. ప్రేమించబడే హృదయానికి మాత్రమే అర్థం అవుతుంది.

ప్రేమ అనేది ఒక అనుభూతి. మధురమైన అనుభవం. అనుభూతి అనేది అనుభవిస్తేనే తెలుస్తుంది. మాటలకు అందదు. చూపుల్లోనే మాటలు ఉంటాయి. అనిర్వచనీయమైన అనుభూతి.

... అదీ ప్రేమంటే.

పెళ్ళి అంటే ఇదని చెప్పవచ్చు.

రెండు తనువుల కలయిక. ఇద్దరిదీ ఒకటే మాట. ఒకటే ఆట. ఒకటే లక్ష్యం. ఒకటే బాట. అప్పుడే ఆ దాంపత్యం పల్లవించి పరిమళిస్తుంది.

పెళ్ళికి ముందు ప్రేమ, పెళ్ళి తర్వాత ప్రేమ పరిమళించాలంటే నువ్వే నేను-నేనే నువ్వు, నువ్వు నేను ఒకటే, నువ్వు లేక నేను లేను, మనస్సంతా నువ్వే అనే భావన మనస్సుల నిండా ఉంటే పెళ్ళికి ముందు, పెళ్ళి తర్వాత ఆ ప్రేమ స్థిరంగా ఉంటుంది. పెళ్ళికి ముందు ఉన్న లైంగిక ఆకర్షణ పెళ్ళి తర్వాత కూడా వికసిస్తూనే ఉంటుంది.

## కౌమారంలో ప్రేమ

టీనేజ్‌లో కూడా లవ్ ఉంటుంది. దాన్ని లవ్ అనడం కంటే ఇన్‌ఫాచ్యుయేషన్ అనడం మంచిది. ఆలోచన కంటే ఆకర్షణ ఎక్కువ ఉంటుంది. తొలకరి వయస్సు, తొలకరి ప్రేమ జల్లులు చాలా థ్రిల్లింగ్‌గా ఉంటాయి. మనస్సును మురిపిస్తాయి. ఆలోచన కంటే అనుభూతి గొప్పగా అనిపిస్తుంది. అనుభవంలోకి వచ్చిన కొత్త హాయి మనస్సుని మురిపిస్తుంది, మైమరిపిస్తుంది. కళ్ళు మూసినా, కళ్ళు తెరిచినా నీవే, నీ రూపమే అంటూ మనస్సు పలుకుతుంది. అబ్బాయి నచ్చితే చాలు అమ్మాయి అతనికి దాసోహం అయిపోతుంది. ఆమె మనస్సు నిండా ఆ అబ్బాయి రూపమే. అలాగే అమ్మాయి నచ్చితే చాలు అతని మనస్సు ఆ అమ్మాయి కోసం కొట్టుకుపోతుంది. ఆ ప్రేమకేమీ అర్థం ఉండదు. కేవలం శరీరంలో కొత్తగా వచ్చే మార్పులు, హార్మోన్ల మ్యాజిక్‌లు రసకందంగా మారతాయి.

ఎందుకు ప్రేమించావ్, ఏమని ప్రేమించావ్, దేన్ని చూసి ప్రేమించావ్ అని అడిగితే దేనికీ ఆన్సరు ఉండదు. ఒకవేళ ఆన్సరు ఉన్నప్పటికీ అది ఒకటే. అతను నచ్చాడు లేదా ఆ అమ్మాయి నచ్చింది. అంతేగాని ఇక ఆ ప్రేమకి అర్థం కనబడదు. కేవలం ఎట్రాక్షన్ టీనేజ్ లవ్‌లో ఉంటుంది. టీనేజ్‌లో లైంగికాకర్షణ ప్రముఖ పాత్ర వహిస్తుంది. లైంగికాకర్షణతో కలిగిన ప్రేమ కొందరిలోని అసలైన ప్రేమగా మారుతుంది. ఇన్‌ఫాచ్యుయేషన్‌తో కలిగిన ప్రేమలు గాలి బుడగలు. మాటకి మాట వస్తే ఇట్టే విడిపోతారు. నీతో తూచ్ అంటారు. ఎంత తేలికగా ఒకటవుతారో, అంత తేలికగా దూరం అవుతారు.

## మగవాళ్ళు ప్రేమించడంలో, ఆడవాళ్ళు ప్రేమించడంలో తేడా ఉంటుందా?

మగవాళ్ళు సాధారణంగా తనకంటే తక్కువ వయస్సు ఉన్న అమ్మాయిని ఇష్టపడతారు. ఎట్రాక్ట్ అవుతారు. ఆ అమ్మాయిలో యవ్వనం చూస్తారు. యవ్వనం పొంగులు చూస్తారు. యవ్వనం ఆకర్షణ చూస్తారు.

ఆ యవ్వనం ఆకర్షణలో అమ్మాయి ముఖంలో గ్లో చూడటమే కాకుండా శరీరం మీద ఉన్న ఛాయను కూడా చూస్తారు. అమ్మాయి స్కిన్ టోన్ అబ్బాయిని అధికంగా ఆకర్షిస్తుంది. చర్మంలో కాంతి లేకపోతే అబ్బాయికి ఆకర్షణ కలగడం తక్కువ. ముఖంలో అందాలు కూడా ఆకట్టుకుంటాయి. మిలమిలలాడే కళ్ళు అతన్ని మురిపిస్తాయి. మాట్లాడుతుంటే, నవ్వుతూ

# మగవాళ్ళంటే పడని ఆడవాళ్ళు

కొంతమంది స్త్రీలకి మగవాళ్ళంటే ద్వేషం. వాళ్ళకి పురుషులంటే ఏమాత్రం పడదు. ఈ రకం పురుష ద్వేషం ఏదో ఒక రకమైన స్త్రీలల్లోనే ఉంటుందనుకోవడం తప్పు. కొంతమంది మహిళా బాసుల్లో, మహిళా న్యాయమూర్తులలో, మహిళా హక్కుల నాయకురాళ్ళల్లో, కాలేజీ అమ్మాయిల్లో, ఇలా అక్కడక్కడ రకరకాల తరగతుల స్త్రీలల్లో కూడా ఈ మగద్వేషం కనబడుతుంది. మగద్వేషం ఉండటం వల్లనే కొంతమంది మహిళలు జీవితాంతం పెళ్ళి కూడా చేసుకోకుండా ఉండిపోతారు.

## కొందరు మహిళల్లో ఎందుకీ మగద్వేషం?

మగద్వేషం ఒక్కసారిగా పుట్టుకరాదు. చిన్నప్పటి నుంచి మనస్సులో రగులుతూ వస్తుంది. చిలికి చిలికి గాలి వాన అయినట్లుగా మనస్సులో రగులుతూ, అనేక సంఘటనలతో మంట ఎక్కుతూ మనస్సంతా మగద్వేషంతో నిండిపోతుంది. అణువణువు మగవాని మీద ద్వేషంతో విషం కక్కుతుంది.

## మగపిల్లవాడు ఎక్కువ, ఆడపిల్ల తక్కువ

కొన్ని కుటుంబాలలో పెంపకం విషయంలో మగపిల్లవానికి, ఆడపిల్లకి వివక్షత చూపించడం తెలిసిన విషయమే. అన్నా, చెల్లి ఒకేసారి భోజనం చేస్తే అన్న కంచంలో చేయి కడిగేసి లేచిపోతాడు. తల్లి చెల్లిని అన్న కంచం కూడా తీసి కడగమంటుంది. చెల్లి ఒకవేళ "అన్న కంచం నేను ఎందుకు కడగాలి, అన్ననే కడుక్కోమను" అని అంటే తల్లి వెంటనే "వాడు మగాడే, నువ్వు ఆడదానివి, నువ్వే వాడి కంచం కడగాలి" అని ఆర్డరు వేస్తుంది.

“అన్న నాకంటే పెద్దవాడు, వాడే కడగాలి” అని చెల్లి అంటే తల్లి చెల్లి లెంపలని వాయిస్తుంది. ఆ సమయంలో చెల్లికి ఈ ఆడా మగా వివక్షత అంతుపట్టదు. కాని మగవాడు అయితే మాత్రం ఏమిటి స్పెషల్ అనుకుంటుంది.

కొన్ని కుటుంబాలలో ఆడపిల్ల చదువుని మధ్యలోనే ఆపేసి మగపిల్లవాడిని మాత్రం చదివిస్తారు. మగపిల్లవానికంటే ఆడపిల్ల తెలివైనది అయినప్పటికీ, ఆడపిల్లకి చదువెందుకని ఆపేస్తారు. ఆడపిల్లని అవ్వబట్టే కదా నన్ను తక్కువుగా చూస్తున్నారు అని బాధపడుతుంది. అన్నయ్య కంటే నేనేం తక్కువ, ఎందులో తక్కువ, నన్ను ఎందుకు చదువు మాన్పించేయాలి అనే కోపం రగులుతుంది. మగవాడైతే గొప్ప ఏమిటి అనిపిస్తుంది. మగపుట్టుక వల్లే ఛాన్సులు కొట్టేయడం చూసి ఈర్ష్య కలుగుతుంది. వివక్షతలో నుంచి వచ్చిన ఈ ఈర్ష్య ద్వేషంగా, మగద్వేషంగా పురివిప్పుతుంది. మనస్సులో మగద్వేషం రగులుతూనే ఉంటుంది. మనస్సులో అంతర్గతంగా ఈ వివక్షత మీద ఉన్న వ్యతిరేక భావం అవకాశం వచ్చినప్పుడు బహిర్గతం అవుతుంది, మగద్వేషంగా బయటపడుతుంది.

## పెరుగుతున్న వయస్సుతో పాటు రగిలే మంట

అడుగడుగున స్త్రీ పురుషుల మధ్య వివక్షత చూపించబడుతూనే ఉంటుంది. మగవాడు ఎక్కువ, ఆడది తక్కువ అనేది ఎన్నింట్లోనో కనబడుతుంది. ఉద్యోగాల్లో, వ్యాపారాల్లో, అనేక రంగాలలో స్త్రీకి తక్కువ అవకాశాలు, పురుషులకి ఎక్కువ అవకాశాలు ఇవ్వడం ఉంటుంది. స్త్రీని చులకనగా చూడటం ఉంటుంది. మగవాడు, ఆడది చేసే పని ఒకటే అయినా జీతం మగవాడికి ఎక్కువ, ఆడదానికి తక్కువ ఉంటాయి. చిన్నప్పుడే స్త్రీ పురుషుల వివక్షతతో గాయమైన కొందరి మహిళల మనస్సులు అడుగడుగుకి అనుభవిస్తున్న రోషంతో మంట అనిపిస్తుంది. స్త్రీ పురుషులిద్దరూ ఒకటే అయినా మగవాడు కావడంతో ఛాన్స్ కొట్టేయడంతో కొంతమంది మహిళలు భరించలేకపోతారు. వాళ్ళల్లో మగద్వేషం చెప్పలేనంత పెరిగిపోతుంది.

## రాజకీయాల్లో కూడా మేల్ డామినేషనే

రాజకీయాల్లో మహిళలు ఎంత చురుగ్గా పాల్గొన్నప్పటికీ మహిళలని చులకనగా చూడటం ఉంటుంది. మేల్ డామినేషన్ స్పష్టంగా కనబడుతుంది. మగద్వేషాన్ని ఈ మేల్ డామినేషన్ మరింత పెంచుతుంది. తాను స్త్రీ కావడం వల్ల అవకాశం కోల్పోవడం, మగవాడు కనుక అవకాశం కొట్టేయడంతో మగద్వేషానికి మరింత ఆజ్యం పోయడం అవుతుంది. ఉద్యోగాల్లో,

# స్త్రీ పురుషుల్లో అంతుచిక్కని అంతరంగాలు

ఎన్ని ఏళ్ళుగా కాపురం చేసినా భార్యా భర్తలు ఇద్దరిలోనూ కొన్ని విషయాలు అంతుపట్టకుండా ఉంటాయి. కొన్ని విషయాలు సమస్యలు తెచ్చిపెడితే మరికొన్ని విషయాలు ఎంతో ఆసక్తిని కలిగిస్తుంటాయి. ఒక రకంగా చెప్పాలంటే ఆలుమగలు, వాళ్ళ అంతరంగాలు, అర్థంకాని పజిల్ వంటివి. అయినా లోతుగా మానసిక విశ్లేషణ చేస్తే కొన్ని జవాబులు దొరకకపోవు. అంతుచిక్కని అంతరంగాలు ఏమిటో చూద్దాం.

## 1. భార్య ఎంత అందమైనదైనా మగాడు పక్కచూపులు ఎందుకు చూస్తాడు?

అందరూ కాకపోయినా కొంతమంది మగవాళ్ళయినా అందమైన భార్య ఉన్నప్పటికీ పక్కచూపులు చూడటం ఉంటుంది. అదేదో పాడు బుద్ధి అనుకుంటే పొరపాటే అవుతుంది. అందాన్ని ఆస్వాదించడం ప్రతీ వ్యక్తిలోనూ ఉంటుంది. ఒక చక్కని పుష్పాన్ని చూసి ముచ్చటపడని వ్యక్తి ఉంటాడా? తన దగ్గరే ఓ అందమైన పుష్పం ఉన్నప్పటికీ మరో అందమైన పుష్పం కనబడితే చటుక్కున దానివంక చూడటం ఉంటుంది. ప్రతి వ్యక్తిలోనూ అందాన్ని ఆస్వాదించాలనే తత్వం ఉండటమే ఇందుకు కారణం. అదే విధంగా అందమైన భార్య ఉన్నప్పటికీ మరో అందం ఓ క్షణం మనస్సుని ఆకట్టుకోవచ్చు. మనస్సు ఒక్క క్షణం ఆ అందాన్ని చూసి మురిసిపోవచ్చు.

అది అలా ఉండగా అందమైన భార్యే కావచ్చు కాని ఆమె అతని అభిరుచికి తగిన విధంగా ఉండేది కాకపోవచ్చు. అందం ఉన్నప్పటికీ అతని అభిరుచి మేరకు ఆమె

ప్రవర్తించకపోతే ఆమె మీద ఆసక్తి తగ్గుతుంది. అది మరో కొత్త అందాన్ని అన్వేషించడానికి కారణం కావచ్చు.

కొత్తదనం అంటే ఎవరికైనా ఇష్టమే. కొందరు చెప్పవచ్చు, కొందరు చెప్పలేకపోవచ్చు. వాళ్లలోని సంస్కారం, విలువలు మనస్సులోని భావాన్ని వ్యక్తీకరించకుండా అడ్డుపడవచ్చు. అంతమాత్రాన వాళ్లల్లో కొత్తదనం అంటే ఇష్టం లేదని కాదు. కొంతమంది మగవాళ్ళ బుద్ధి మరోలా ఉంటుంది. అందమైన భార్య అయినప్పటికీ ఎప్పటికీ తనదే అయ్యి ఇంట్లోనే ఉంటుంది. ఏ క్షణానికైనా అందుబాటులోనే ఉంటుంది. ఓ అందమైన స్త్రీ ఛమక్ చమక్ అంటూ ప్రత్యక్షమైతే ఓసారి ఆ అమ్మాయిని పలకరించాలని, ముచ్చట్లు ఆడుకోవాలని అనుకోవడం మామూలే. వచ్చిన అవకాశాన్ని మిస్ అయిపోతే మళ్ళీ అంత అందమైన అవకాశం తిరిగి దొరకకపోవచ్చు. ఆ అందమైన అమ్మాయి మాయమైపోవచ్చు. అందుకని అనుకోకుండా తగిలిన అవకాశాన్ని జారవిడుచుకోవడానికి మనస్సు ఊరుకోదు.

అందమైన అనుభూతులు కోసం మనస్సు ఎల్లప్పుడూ ఉవ్విళ్ళూరుతూ ఉంటుంది. అందమైన భార్య ఉన్నప్పటికీ పక్క చూపులు చూడటానికి అతనిలోని పురుష స్వభావమే కారణం. నేను మగాడిని, నేను ఏమైనా చేస్తాను. నన్ను అడిగే హక్కు ఎవరికీ లేదు. నేను ఏం చేసినా చెల్లుబాటే అవుతుంది. అవసరం అయితే నా మగతనం కూడా చూపిస్తా అనే పురుష అహంకారం అందమైన భార్యని పెట్టుకుని కూడా మరో అందమైన అమ్మాయిని పక్క చూపులు చూడటానికి కారణం అవుతుంది.

చాలామంది మగవాళ్ళు రొటీన్ లైఫ్ నుంచి, రొటీన్ స్టిమ్యులేషన్ నుంచి భిన్నంగా కోరుకుంటారు. అందమైన భార్య ఉన్నప్పటికీ ఆ లైఫ్ రొటీన్ అనిపిస్తుంది. ఆ రొటీన్, ఆ బోర్ అధిగమించడానికి ఓ రిలీఫ్‌గా అందమైన అమ్మాయిలు తారసిల్లితే అటు చూపులు పోవడం మామూలు అవుతుంది.

అందమైన భార్య ఉన్నప్పటికీ ఇద్దరి మధ్య రిలేషన్‌షిప్ ప్రాబ్లమ్ చోటుచేసుకుంటే పక్కచూపులు మామూలు అయిపోతాయి. భార్యా భర్తల మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదరాలి. కెమిస్ట్రీ చక్కగా కుదరకపోతే అందమైన భార్య ఉన్నప్పటికీ అమె మీద క్రేజ్ అంతగా ఉండదు. దాంతో పక్క చూపులు కొంత ఉపశాంతిని కలిగిస్తాయి. కొన్ని సందర్భాలలో భార్య ఆరోగ్యం

**End of Preview.**

**Rest of the book can be read @**

http://kinige.com/book/Dampatya+Madhurimalu

* * *